


# అప్పటికీ-ఇప్పటికీ...

పొటారుగా తలలు పైకెత్తి నింగికేసి చెట్లు పెరుగుతున్నాయి. శూన్యాన్ని వెదుక్కుంటూ గాలి వీస్తుంది. నీరు మెరకల నుండి పల్లాలకి ప్రవహిస్తుంది. అగ్ని అందినదాన్ని దహిస్తూ . . అప్పుడప్పుడు అలజడిని కూడా రేపు తుంది. సూర్యుడు వెండి కిరణాల్ని వెదజల్లుతున్నాడు. అవి వేడిగా లోకమంతా పరుచుకుంటున్నాయి. చంద్రుడు వాటిని తీసుకుని బంగారాన్ని పులిమి వేడిని మింగి, చల్లదనాన్ని కక్కి, అందుటోల కిరణాల్ని ముంచి, సూర్యుడు లేని అవతలివైపుకి, చల్లగా ప్రసరిస్తున్నాడు. ఆకాశంలో విహరించే మేఘాలు ఎర్రదనాన్ని తమ అంచులకు పులుము కుని సంధ్యా సమయాల్లో, సంధిలో వున్న లోకాన్ని చూస్తున్నాయి.

కాలాలు మూడూ తమ వంతు కర్తవ్యాన్ని నెర వేరుస్తున్నాయి. అలాంటి సమయంలో...

అప్పుడు ...

తనవంతు కర్తవ్యానికి పెద్దలు వచ్చని తోరణాల పందిరి క్రింద 'భర్తకు భార్య' అనే నామకరణంచేసి, గుర్తుగా పచ్చని తాడు మెడలో వేసి, పట్టుచీరెకట్టి, 'దీర్ఘ సుమంగళీభవ' అంటూ దీవించి 'విహావా'లో పంపుతున్నారు. విశాలాక్షి ఆలోచిస్తుంది.

ఈ వంతు కర్తవ్యానికి ధర పదిహేను వందల రూపాయలు. అంతకు పైసా తక్కువైనా నాన్న పసేమిరా ఇంటిముందు పందిరి లేవదన్నాడు.

ఎవరూ కానీ ఇవ్వకుండానే గాలి వీస్తున్నప్పుడు అర్ధణా ఖరీదు కూడా ఎవ్వరూ ఇవ్వకుండా ఆకాశంలో మేఘాలు పాడి ప్రాంతం నోటిలో తడిని వర్షంగా గుమ్మరిస్తున్నప్పుడు వీటన్నింటికీ వారసులైన మను ష్యులు తన వంతు కర్తవ్యానికి మాత్రం ధరను నిర్ణయించారేం ...

మొన్నటిదాకా తనో నాన్న కూతురు. ఇప్పుడు తనో భర్తకు భార్య. రేపో పిల్లవాడికి తల్లి. ఆపై ఒకకోడలికి అత్త.

నాన్నకు కూతురైనప్పుడు లేని ధర, పిల్లవాడికి తల్లిగా మారినప్పుడు లేని ధర, కోడలికి అత్తగా మారినప్పుడు లేనిధర— భర్తకు భార్యగా అయి

బొల్లిముంత నాగేశ్వరరావు

నప్పుడు మాత్రమే ఉందేమో?

విశాలాక్షి ఆలోచిస్తుంది.


తనిప్పుడో భార్య. పదిహేను వందల రూపాయ లకు విలువ గట్టి కొనుక్కుపోతున్న భార్య. సమస్త విషయాలూ ఇక ముందు [illegible] భరించాలి భార్య.

తనకు స్థానం పురుషుడికి ఎడమ ప్రక్క.

కుడి ఎడమల తేడా తెలియ లేకపోయినా, కుడి ప్రక్క మాత్రం కూర్చోటానికి [illegible] దన్నారు.

మీనా తనకూ, పల్లకీ పురుషుడికీ కేటా యించారు. పల్లకీలోని ఆ పురుషుడు తనకు భర్త. పల్లకీ నడుస్తున్నప్పుడు గాలిధారాళంగా వస్తుంది. వచ్చినిచెట్లూ, ఆకాశంలో ఎగిరే పిట్టల్లా, [illegible] బయళ్ళూ, పందూరాల్లో పల్లగా [illegible] మేఘాల్లా అన్నీ ఆయనకు కనిపిస్తూ [illegible] చూస్తూ ఆయన పరవశించిపోతాడు.

కానీతనకిక్కడ చీకటి [illegible] మీనా ... తలుపులు వేసేశారు. చిన్న చిన్న కంతలు. వీటిల్లోంచి [illegible]




లేదు. క్రింద బోయీల అర్థంకాని అరుపులు.

అవును — తనకేది అర్థమయ్యింది గనుక అవి అర్థమవుతాయి. కాళ్ళక్రింద పాదుల్లాంటిరాళ్ళు గుచ్చుకుంటూ ఉంటే— భుజాలు నొప్పెడుతూ ఉంటే, శరీరం అలసిపోయి స్వేదం ధారలుగా పడుతూ ఉంటే, బరువుగా ఉండే ఈ చీకటి చిలుకను మైళ్ళకు మైళ్ళు మోసుకుని తీసుకు పోవాలి. పొట్ట నిండేందుకుతానుపడే శ్రమ తాలూకూ భయంకర జీవితం అర్థంకాక వారు అవ్యక్తంగా అరుస్తున్నారు. ఆ అరుపుల అర్థం ఎవ్వరికీ పట్టదు.

విశాలాక్షి బరువుగా నవ్వుకుంది.

నోర్లెండిపోయిన బోయీలు మీనా మెల్లగా నేలమీదికి దించారు. అదో సత్రం అయి ఉంటుంది. బాటసారుల మాటలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు తను బయటికి దిగి చూడటానికి వీల్లేదు.

ఎక్కడెక్కడినుండో ప్రయాణంచేసే వారంతా క్షణకాలం విశ్రాంతి తీసుకోవాలి. గుక్కెడు నీళ్ళు గొంతులో పోసుకుని మరలా ప్రయాణం మొదలెడతారు.

విచిత్రమైన ప్రయాణాల్లో విశ్రాంతి మందిరాలు.

ఇక్కడ లభించే ప్రాణం నిలిపే నీరుకూ, నీడకూ ఖరీదు లేదు. ప్రపంచాన్ని ఇల్లుగా, ప్రజల్ని ఆత్మీయులుగా ఎంచి ఎవరో ఒక మహానుభావుడు డబ్బును వెచ్చించి ధర్మ సత్రం కట్టించాడు. ఇక్కడ ప్రధానమయ్యింది ధనం కాదు.

కానీ తను తిరిగిన మలుపులోనే పదిహేను వందల రూపాయలకి ఎంత ప్రాముఖ్య ముందీ, ఎంత ప్రాధాన్యత ఉందీ తలుచుకుంటే ... జరిగింది వివాహమేనా అనే అనుమానం విశాలాక్షికి కలిగింది.

కాదు —ఒక బేరం.

ఆమె కేదో అవమానంవేసింది. ఇంత పవిత్రమైన కార్యానికి, ఈ సృష్టికి మరో సృష్టిని ప్రసాదించే కార్యానికి, మనిషి బేరమాడుతున్నాడా?

ఈ వివాహమే జరక్కుంటే.

విద్యా పీఠాలు మూగబోతాయి. వైద్యాలయాల్లో వైద్యు లుండరు. వీధుల్లో మనుష్యులు తిరగరు. చివరి తరం ముసలివాళ్ళు చివికి చివికి చచ్చిపోతారు. ప్రపంచ మొక కంకాళాలబీడుగా, ఆవేదనల గోడుగా మారిపోతుంది. భయంకరమైన చీకటిలో బాధల పల్లవిని పాడుకుంటూ గాలి గోల చేస్తుంది! 'వల్లప్ప' పాటలు పాడుకుంటూ గిరగిర తిరుగుతూ తను పడేప్పుడు నాట్యం చేసే లేగులాటీల చిరు బుగ్గల చిన్నారులు కనిపించక పోయేసరికి 'వాన' వెలవెల పోతుంది. చేతులెత్తి చప్పట్లు కొట్టే చిన్నారులు కనిపించకపోతే 'హరివిల్లు' ఆకాశంలో తన రంగుల అందాల్ని విరబూయలేకపోతుంది. విరులు సిరు లొలికించే వసంతంలో తన కుహూ కుహూ కమ్మని రాగానికి ప్రతిగా పలికే పసి కంఠాలు వినిపించకపోతే కోయిల తన అరుణారుణ నేత్రాల నుండి కన్నీటిని కార్చుతుంది.

భావికాలపు భాగ్యోదయం ఈ వివాహం.

కర్షకులు, కార్మికులు, కవులు, కళాకారులు, ప్రవక్తలు, ప్రబోధకులు ఎందరో ఈ వ్యవస్థ నుండి వెలికి వేస్తారు. అలాంటి పవిత్రమైన ఈ వ్యవస్థ పదిహేను వందల రూపాయల వెల గట్టుకుని ముగించబడింది.

విశాలాక్షి నవ్వుకుంది. వివాహం నొసటి వ్రాత. స్వర్గంలో బ్రహ్మ గీసిన గీత.

నిజమా?

తన నొసటి వ్రాత కింద పదిహేను వందల రూపాయల 'పద్దు' సుకూడా మొత్తంగా రాసి పంపాడా బ్రహ్మ.

కామాంధుడైన నవాబు. చేసుకున్న నలభై మంది నొసటి మీద డిటో డిటో వ్రాతల్ని బ్రహ్మ ఎందుకు వ్రాసినట్టు? ఏది దీనికి సమాధానం?

భార్య చచ్చిపోతే పురుషుడికి తన పేరు నొసటి మీద వ్రాయబడ్డ మరో స్త్రీ భార్యగా దొరుకుతుంది. కానీ అదే పురుషుడు చనిపోతే ఆ స్త్రీ సజీవంగా చితిమీద సహగమనం ఇదెక్కడి న్యాయం?

అవును ఇది న్యాయమే.

వ్రాసింది బ్రహ్మ కదూ. బ్రహ్మ పురుషుడు కదూ.

పురుష పక్షపాతం.

విశాలాక్షి మెల్లగా నిట్టూర్చింది.

మీనా కదిలింది. బోయీల అరుపులు మెల్లగా మొదలయ్యాయి. జీవన పథంలాగే తనిప్పుడు పోయే దారికూడా సుదీర్ఘంగా ఉంది. ఎన్నో మలుపులు మరెన్నో చిన్ని చిన్ని మజిలీలు.

తన స్త్రీ జీవితానికి జీవన గమనంలో ఎక్కడ మజిలీ?

ఆమె ఆలోచించింది.

ఎక్కడా కనిపించ లేదు.

తానిప్పు డొక యంత్రంలా మారబోతుంది. పదిహేను వందల రూపాయల విలువ గల ప్రాణమున్న యంత్రం.

దీనికి కొన్ని బాధ్యతలూ, బరువులూ ఉన్నాయి.

సూర్యకిరణాలు ఎర్రగా, చలిగా కిటికీ రెక్కల్ని తాకకముందే కడివెడు నీళ్ళూ కలాపి చల్లాలి. ఇల్లు శుభ్రం చెయ్యాలి. ముత్యాల్ని ముగ్గుల్లో అమర్చి ముంగిలి తీర్చి దిద్దాలి. ఇంటిల్లపాదీ వంటపాత్రల్ని కంటి కింపుగా తోముకోవాలి. వంటచెయ్యాలి. పచనంలో రుచితగ్గితే పురుష అహంకారపు పొకడలు పరుషంగా తగులుతాయి.

అమ్మ అనుభవించింది. అదే జీవితం తనకూ. పప్పు చారులో రుచి తగ్గినప్పుడు ఎంత తప్పుగా వాగేవాడు. తలుచుకుంటే సిగ్గు.

మధ్యాహ్నం అవుతుంది.

బట్టలు ఉతకాలి. వాకిలి ఉతికేవి వాకిలి కేసినా తన వంతు మరి కొన్ని ఉంటాయి.

సాయంత్రం చక్రభ్రమణంలా మరలా పని మొదలు.

నిర్విరామమైన చాకిరీ.

యంత్రానికీ, తనకీ ఒక స్పష్టమైన తేడా ఉంది. యంత్రం ఆగిపోయి మొరాయిస్తే యజమాని బాధ పడతాడు. ఎవరినో తీసుకొచ్చి బాగుచేయిస్తాడు.

తన జీవితం అలాంటిది కాదు. అనారోగ్యంగా మంచాన పడితే యజమాని 'కర్మ' అంటూ తిడతాడు. ఆవేదన పడటం తన వంతవుతుంది. ఆయాసంలో పనిచేయ లేనప్పుడు అమ్మ నెలా తిట్టేవాడు నాన్న.

విశాలాక్షి కెందుకో భయం వేసింది.

బోయీలు పెద్దగా అరుస్తున్నారు.

ఎందరు నూతన వధువుల జీవితాల్ని ఈ చీకటి పెట్టె ఎక్కడెక్కడికి మోసిందో! ఈ మీనాకి ఎంత చరిత్ర!

మొట్టమొదటిగా ఏ నూతన వధువు ఈ మాతన 'మీనా' మీద అడుగు పెట్టిందో! దీనికి

మాట లొస్తే ఎంత కాలక్షేపం.

ఏయే దార్లలో, ఏయే వూర్లకిపోయిందీ ఏ వధువు ఎలా ఉందీ అన్నీ వివరంగా చెప్పేది.

అన్నట్లు మీనా చెప్పలేదేమో కాని, బోయీల నడిగితే చెప్పరూ? చెబుతారు ఎన్ని కరాల్ని ఈ మీనా మోసిందో?

బతుకుమార్గాలు ఎంత విభిన్నంగా ఉంటాయి. అమ్మ, నాన్న తనకు ఈ వివాహ జీవితాన్ని వారసత్వంగా ఇస్తే. ఈ బోయీల తండ్రులు మీనాల్నీ, పల్లకీల్నీ వీరికి బతుకుమార్గంలో ప్రసాదించారు కాబోలు భరించబడే 'భార్య'ల్ని కాసేపు భుజాల మీద భరించి అత్తవారిండ్లకు చేర్చుతున్నారు.

విశాలాక్షి కాస్సేపు కళ్ళు మూసుకుంది. ఆలోచనలు మరలా పెళ్ళి వీధికి పోయాయి.

పెళ్ళి.

సరైన అర్థం ఆమెకు దొరకలేదు.

మొదట ఈ భూమిమీద ఏ పురుషుడూ, ఏ స్త్రీ వివాహం చేసుకుని ఉంటారో! ఈ సృష్టి ఎలా ప్రారంభమయ్యిందో వూహించడానికి ఆమెకు ఆలోచ చాల్లేదు. అంతు పట్టని ఆ విషయం మనసులో లీలగా మెదిలి మాయమై పోయింది.

మీనా కదిలి పోతుంది—భూమికి ఎత్తుగా బోయీల భుజాల మీద నిలబడి.

మార్గంలో ఏదో రు. పిల్లల కేకలూ, చప్పట్లూ అస్పష్టంగా వినిపిస్తున్నాయి. జనం వినాలని కాబోలు బోయీలు మరింత బిగ్గరగా అరుస్తున్నారు.

విశాలాక్షి మనసు కేక వేసే పిల్లల వీధికి పోయింది.

తనూ ఒకప్పుడలాగే కేకలు పెట్టింది. పల్లకీల్లో మీనాల్లోని మనుష్యుల్ని వింతగా చూసింది. అప్పట్లో పెళ్ళి కొడుకులూ, పెళ్ళి కూతుర్లూ అంటే తన కెంత ఆసక్తిగా ఉండేది.


రాజభటుల్ని చూస్తే ఎంత భయం వేసేదో పెళ్ళి జంటల్ని చూస్తే అంత ఆనందం కలిగేది.

పన్నులు కట్టలేదనీ, ప్రభువుకు ఎదురు తిరిగారనీ, వారు ఇళ్ళు కొచ్చి మనుష్యుల్ని లాక్కెళ్ళుతుండేవారు. సదరు మనుష్యుల తాలూకు స్త్రీలు ఏడుపులూ, పెడబొబ్బలూ. అయినా రాజభటుల కేం దయా, కరుణా ఉండవు. ఎంత భయంకరంగా కనిపిస్తారు.

అప్పుడు త ననుకొనేది—ఈ రాజభటులనే వాళ్ళను ఎవరు తయారు చేస్తారు? మనుష్యుల నుంచేనా వీరు ఉద్భవించేది. తల్లి అన్న తరవాత ప్రతి వారికీ కరుణా, జాలి, దయ ఎన్నింటినో బోధించి కథలు చెపుతుండే.

వీళ్ళ హృదయా లింత పాషాణంలాగా ఉంటాయేం?

జానెడు మీసాలు, ఎర్రగా ఉబ్బిన కళ్ళు, కండలు పట్టిన చేతులు, బానల్లాంటి కడుపులు. నోటిలో బూతులు. చేతుల్లో కొరడాలు! గుర్రాల మీద వాళ్ళు వస్తుంటే అందరికీ భయం వేసేది. ఎక్కడి వాళ్ళక్కడ తప్పుకుని ఇళ్ళల్లో దూరేవారు. ఆ రోజు ఎవరినో లాక్కెళ్ళారు. వూరంతా గుసగుసలు పోయారు. తీసుకెళ్ళిన వాడిని చంపేస్తారనీ, వాడిక




తిరిగి రాడనీ.

ఈ దేశాన్నేలే ప్రభువు ఎంత దిక్కుమాలిన వాడో. ప్రజల్ని కన్నబిడ్డల్లా పాలించమన్నారు గానీ ప్రాణాలు తీయమనలేదే.

ఆ రాజభటులు ఏడుపులకీ, విషాదానికీ, ఎడబాట్లకీ సంకేతం అయితే ఈ వివాహం ఒక కలయికకి సంకేతం. అందుకే ఈ వివాహాల్ని చూసినప్పుడు ఒక ఆనందం, ఆహ్లాదం.

చిన్నతనంలో కలిగిన ఆ ఆనందమూ, ఆహ్లాదమూ ఇప్పుడేదీ మనసులో.

విశాలాక్షి గట్టిగా గాలి పీల్చి వదిలింది.

ఎలా ఉంటుంది. ఈ పవిత్రమైన కలయికకి పునాదిగా పదిహేను వందల రూపాయలు మాత్రమే ఉన్నాయని తెలిశాక.

'కానీ' తగ్గినా నాన్న అంగీకరించే వారుకాదు. ఆ తగ్గిన 'కానీ' దొరక్క పోయినా ఆయన వచ్చేవారు కాదు.

ఇదో విచిత్రమైన బేరం.

ఇందులో ఎవరిది లోపం. ధరను నిర్ణయించిన నాన్నదా? కొన్న భర్తదా? ఏదీ అర్థం కాలేదు విశాలాక్షికి.

ఇంతలో అత్తవారిల్లు వచ్చింది.

ముందుగా కుడి కాలు పెట్టమన్నారు.

ఎడమ వైపు కూర్చున్న స్త్రీకి ఇక్కడ విలువయ్యింది కుడి కాలు ఒకటుందన్నమాట.

నవ్వుకుంటూ విశాలాక్షి లోనికి పోయింది.

ఇంటికి నాలుగు గోడలు—పైన కప్పు.

ఇప్పుడు తనో కాస్త పెద్ద 'మీనా' లోకి అడుగు పెట్టినట్లుగా ఆమెకు తోచింది.

ఇది 'జీవితం మీనా'. బయటికి చూడటానికి చిన్ని చిన్ని కిటికీ రెక్కలు మాత్రమే దీని కుంటాయి. ఆ మీనాని బోయీలు మోశారు. ఈ మీనా లోని సమస్తమయిన పనినీ తనే మోయాలి. ఆ మీనాని తనను కూర్చో పెట్టి కదిలి వచ్చింది.. ఈ మీనా అలా కాదు. కదలకుండా ఒక చోట ఉంటుంది. తనే దీని చుట్టూ నిరంతరం కదలాలి.

జీవనయాత్రలో ఇది తనకు లభించిన నిశ్చలితమైన ఆఖరి 'మీనా'. దీని గోడల అంచుల మధ్యే తన సమస్తమూ జరిగి పోతుంది.

దీని విశాలత ఎలాంటిది ఆమె ఆలోచించింది.

ఇంతలో పక్కింటి నుండి స్త్రీని కొడుతున్న పురుషుని కేకలూ స్త్రీ ఆక్రందనా వినిపించాయి.

తన భర్త నోటినుండి మొదటిసారిగా వెలువడిన మాటల్నికూడా ఆమె వింది.

'మండని రెండు వేలు కన్యాశుల్కం ఇచ్చి తీసుకొచ్చుకున్నాడు.. జీవితానికి సుఖం లేదు. పాడు లేదు. ప్రతి దానికీ ఎదురు తిరుగుతుంది..

అత్తగా రది—'కొడుతురా మరి. దానికి తగిన శాస్తి జరుగుతుంది!'

మొదటి మాటలు పురుషుడవ్వా, రెండో మాట స్త్రీ నోటినుండి రావటం విశాలాక్షికి విచిత్రంగా కాక, భయంకరంగా తోచాయి.

మరుక్షణం నుండీ ఆమె మాటల్ని వదిలిన మరబొమ్మలా తయారయింది.

సూర్యునిచుట్టూ భూమి తిరుగుతుంది. భూమి చుట్టూ చంద్రుడు తిరుగుతున్నాడు. గాలి చాలుగా వీస్తుంది. మేఘాలు నీలిగా కనిపిస్తున్నాయి.

పూవుల చుట్టూ కీటకాలు తిరుగుతున్నాయి.

బెల్లంచుట్టూ చీమలు తిరుగుతున్నాయి.

ధనం చుట్టూ మనుషులు తిరుగుతున్నారు.

ఇప్పుడు —

మరో 'విశాల'కి వివాహం జరిగింది.

విశాల అత్తవారింటికి పోయింది. కారులో, దూరంగా ఉన్న వూరుకు. కారు వేగంగా పోతుంది.

దాని నాలుగు చక్రాలూ కాలం కంటే వేగంగా ... ముందుకు దూసుకుపోతున్నాయి.

విశాల ఆలోచిస్తుంది.

తనకు వివాహం జరిగింది. స్నేహితురాలు వనజను వివాహానికి అర్థం చెప్పమంది. కాస్తంత రచయిత్రి కాబట్టి కలగాపులగంగా చెప్పింది.

విభిన్న దృక్పథాల కలయికే వివాహం అంది. భిన్న సంస్కృతుల మేలు కలయికలో క్రొత్తదనాన్ని ఉత్పాదన చెయ్యటమే వివాహమంది. ఈ సృష్టిలో మనుగడికి వివాహం ఒక మహోన్నతమైన యజ్ఞం అంది. ఇంకా ఏమేమిటో వాగింది.

ఇప్పుడవన్నీ తలుచుకుంటే తనకు నవ్వు వస్తుంది! వివాహమంటే తన దృష్టిలో అవేంకావు.

పదిహేనువేల రూపాయల్ని ఒక పురుషుని చేతిలో ఉంచి, పసుపు గుమ్మరించిన 'మరో' జీవమున్న పని ముట్టును అతని వెంట పంపటం.

ఇక్కడ విశాలకున్న వివేచనగానీ, సంస్కృతిగానీ లెక్కలోకి తీసుకోబడలేదు. లెక్కకువచ్చింది పదిహేను వేల రూపాయలు మాత్రమే.

విశాల నిట్టూర్చింది.

కారు జోరుగా పోతుంది. నల్లని తారు రోడ్డు మీద. చెట్లు వెనకకు పరుగెత్తుతున్నప్పుడు తను ముందుకు దూసుకుపోతుంది. తనకు కుడివైపున భర్త ఉన్నాడు.

నల్లని మీసాలు, హిప్పీలాగా పెంచిన జుట్టు. ఏదో ఆఫీసులో ఉద్యోగం.

ఈయన ఏది చేసినా ఖరీదే...

ఆఫీసులో పనిచేసినందుకు 'లంచం' ఖరీదు, నెలకోసారి జీతం ఖరీదు, చివరికి వివాహం చేసుకున్న ఖరీదు.

జీతంగాక పై సంపాద నుందని పెళ్ళిచూపుల వాడు చెప్పుకు పోతున్నాడు. అలాగని కట్నం ఖరీదు పెంచమన్నాడు.

పదిహేనువేల రూపాయల్ని సూట్ కేసులో భద్రంగా పెట్టుకుని, మరింత భద్రంగా తాళం వేసుకుని, దాన్నిమాత్రం కుడిప్రక్కన పెట్టుకుని, తననుమాత్రం ఎడమప్రక్కన పెట్టాడు.

విశాలకు విచిత్రమైన నవ్వు వచ్చింది.

అందరి చూపులూ ఆప్యాయంగా ఆ సూట్ కేసును తడుముతున్నాయి. ముందున్న మామగారి చూపు ఒకటికి పదిసార్లు వెనక్కి తిరుగుతుంది. ప్రక్కనున్న అత్తగారి చూపు వదేసదే ఆటే ప్రసరిస్తుంది.

తన వంక అంత ఆప్యాయంగా ఎవరూ చూడటం లేదు. ఒకవేళ చూసినా వారికి తనెలా కన్పిస్తుందో..

ఒక అప్రధానమైన వస్తువులా, ఒక అనావసరమైన వస్తువులా, కరెన్సీనోట్ల తర్వాత మాత్రమే కంటికి కనబడే వస్తువులా — ఇంకా ఎలాగో ఎలాగో కనిపిస్తుంది.

పదిహేనువేల రూపాయల తాళంచెవి భద్రంగా జేబులో ఉంది. తన కేసిన మూడు ముళ్ళ తాళాకూ మనసు ముడి శ్రీవారి శరీరంలో ఎక్కడుంది??

విశాల చిన్నగా నవ్వుకుంది. మరలా వెంటనే అనుకుంది!

మూడుముళ్ళూ తనకా వేసింది! కాదు. ముడికి ఐదువేల చొప్పున పదిహేనువేల రూపాయలకీ మూడు ముళ్ళు పడ్డాయి. మనసు ముడి కిక్కడ అవకాశం లేదు.

ఆయన ఏదిచేసినా ఖరీదే ...

రేపు శోభనం రోజున 'బంగారు ఉంగరం' ఖరీదు చెల్లించందే అలక పాన్పును వీడరు. పండగలకు ఇంటికి తీసుకొచ్చుకోవాలన్నా పైకం ముట్టజెప్పాల్సిందే...

మూడు ముళ్ళు 'మనీ'తోగాని, తన మనసుతోనా పడింది.

విశాల వెకిలిగా నవ్వుకుంది.

ఖరీదైన యజమాని వంక కన్నార్పకుండా ఒకసారి చూసుకుంది.

యజమాని—ఇంతకుముందు తన సమస్తానికీ యజమాని ... ఎక్కడో ఎప్పుడో తను చదువుకున్నది గుర్తుకొచ్చింది.

సేవకుడు—యజమాని ... ఏదో కథ. పని భారాన్ని భరించలేక విశాల విశ్వంలోకి వెళ్ళిపోవాలని సేవకుని ఉబలాటం. పారిపోవటానికి ప్రయత్నం చేస్తాడు. కనిపెట్టిన యజమాని సేవకుణ్ని చితక బాదుతాడు.

కొరడా చేత్తో పట్టుకుని,కళ్ళెర్రచేసి అంటాడు.

"... సంతలో ఎంతో ధనం పోసి నిన్ను కొన్నారా. నువ్వెక్కడికీ వెళ్ళటానికి వీలులేదు. చచ్చినదాకా పని చేస్తూ ఇక్కడ పడిఉండాల్సిందే ..."

గత చరిత్రలోని జుగుప్సాకరమైన వ్యాయం



వీళకు . . .

చిత్రం — గోపాలరావు

అది. యజమాని సేవకుణ్ణి కొనుక్కున్నాడు.

మరిక్కడ ...

యజమానిని తనే కొనుక్కుందేం!

విశాలకి శరీరమంతా చెమటలు పోశాయి.

ఆవేదనలో ఆమె మనసు ఒక్కసారి అరిచింది!

"కాలమా! ఎంత కర్కశత్వాన్ని ప్రసాదించావు స్త్రీకి!"

కారు చిత్రంగా రొదచేస్తూ ముందుకుపోతుంది. మధ్య మధ్య 'హారన్' నోటితో అరుస్తుంది. అరుపు విచిత్రంగా ఉంది.

"తప్పుకోండర్రా ... ఇక్కడ మనిషి 'మనీ'తో పరుగెత్తుతున్నాడు. అతని వెంట విశాల పరిగెడుతుంది!"

హారన్ ధ్వనిలో అదేభావం విశాల మనసుకు వినిపిస్తుంది.

ఆమె నిట్టూర్చింది!

మనుష్యులు తప్పుకుంటున్నారు. దూరంగా నల్లని కొండలు భూమిమీద బోర్లాగా మందంగా పడి ఉన్నాయి. ప్రక్కనే ఉన్న చెట్లు పారిపోతున్నాయి. దూరంగా ఉన్న చెట్లు తనవైపుకే వస్తున్నాయి.

సుదూరమైన భవిష్యత్తు తనవైపుకే నడుస్తుందా?

లేదు. అంతా భ్రమ.

కాలం కన్యాశుల్కం నుండి, వరకట్నం వైపుకి స్త్రీని తీసుకుపోయింది. జీవితం మరింత జటిలమయింది.

విశాల కాస్సేపు కళ్ళుమూసుకుంది.

ఏదో వూరు. మనుష్యుల కేకలు.

కారు ఒక ఇంటి ముందు ఆగింది. ఇంటిముందు పందిరి. పచ్చని తోరణాలు కాస్తంత వడిలిపోయి వ్రేలాడుతున్నాయి. రంగు రంగుల కాగితాలు గాలికి విచిత్రంగా నవ్వుతున్నాయి.

ముందుగా మామ గారు దిగారు కొడుకు వైపు కొచ్చి సూట్ కేసు అందుకున్నారు. గట్టిగా చంకల పెట్టుకుని గడగడా అడుగులువేసుకుంటూ ఇంట్లోకి పోయారు.

ఈలోగా చుట్టుప్రక్కల అమ్మలక్కలు వచ్చి విశాలని ఎగాదిగా చూశారు. ఏవేవో గుసగుసలు.

తర్వాత విశాల భర్తతోసహా దిగింది.

ఇంట్లోకి అడుగుపెడుతుంటే ముందుగా కుడి కాలు పెట్టమన్నారు.

"పిల్లతెం — బంగారం" విశాల అత్తగారితో ఎవరో అంటున్నారు.

"ఏం బంగారమో తల్లీ ... కొరుక్కుతింటావా. కొడుక్కి తగ్గ కట్నం రాలేదని నే నఘోరిస్తుంటే" ఆమె సాగదీసింది.

కుడిపాదం పెట్టబోయిన విశాల ఆగిపోయింది. ఆపాదమస్తకమూ కంపించి పోయింది. ఆనెకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కనిపించకుండా తుడుచుకుంది. కాసేపు నిటారుగా నిలబడింది.

ఏదో నిర్ణయం తీసుకున్న స్త్రీలా — ఎడమ పాదాన్నే ఆ ఇంట్లో గట్టిగా మోపింది. చాలామంది అయ్యో, అయ్యో అన్నారు.

అయినా ఆమె లెక్కచేయలేదు, *